వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 07 సెప్టెంబర్ 2024

## ఆదర్శ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రాయచోటి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



కేజీబీవీ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సుండుపల్లెలోని కేజీబీవీ ఆదర్శ పాఠశాల, వసతి గృహాన్ని పరిశీలించారు. భోజనం, వసతి ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టిలకి తేవాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉచిత ఇసుక పారదర్శకంగా అమలు చేయాలి



బాలరాజు పల్లెలో ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



ఇసుక సరఫరాకు జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని జిల్లాలో పారదర్శకంగా అమలు చేయాలని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇసుకను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. శుక్రవారం రాజంపేట మండలంలోని ఆర్.బుడుగుంటపల్లె ఇసుక క్వారీని బాలరాజు పల్లె వద్ద మంత్రి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో కలిసి వాహణాలకు జెండా ఊపి ఇసుక సరఫరాను ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. లాభాపేక్ష లేకుండా ప్రభుత్వం ఇసుక సరఫరాను ప్రజలకు అందజేసేందుకు ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఇసుక ప్రజలకు అందించేందుకు నిర్వహణ ఛార్జీలు మాత్రమే డిపోల ద్వారా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక నిర్వాహకులు ప్రజలకు సరఫరా విశయంలో సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకల కారణంగా ప్రస్తుతం ఇసుక లభించక ప్రజలు కొంతకాలం ఇబ్బంది పడిన విశయం వాస్తవమే అన్నారు. జగన్ సర్కార్ అరాచకం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంతో ఇబ్బంది ఉన్నా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్ప సాహసోపేతమైన నిర్ణయం అని కోనిడారు. అన్నమయ్య జిల్లాలో మొదటి ఇసుక రీచ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి, మైనింగ్ ఏడీ రవికిరణ్‌లు పాల్గొన్నారు.

### మంత్రిని సన్మానించిన ఒంటిమిట్ట టీడీపీ నేతలు

రాజంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇసుక రీచ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య ఆధ్వర్యంలో ఒంటిమిట్ట టీడీపీ నేతలు సన్మానించారు. ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా ఒంటిమిట్ట మండలంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని కొమర వెంకటనరసయ్య పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో రామదాసు, మోదుగుల నరసింహులు, మామిళ్ల ఈశ్వరయ్య, ఆదినారాయణ, దేవిల్ల బాలమునయ్య, కృష్ణయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల ద్వారానే భక్తి భావం పెంపొందుతుంది : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**గాలివీడు,సెప్టంబర్06,ప్రభాతవవార్త :**

ప్రసుత్త సమాజంలో దేవాలయాల ఏర్పాటుతోనే ప్రజలలో భక్తిభావం పెంపొందించడంతో పాటు సంఘంలో సమైఖ్యత భావం ఏర్పడుతోందని రవాణా, క్రీడా, యువజన శాఖా మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రాయాలయానికి నూతనంగా నిర్మించిన రాజగోపురాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా దేవాదయ, ధర్మాదయ శాఖ అధికారి విశ్వనాథం, గ్రామస్థులు కలసి వేదపండితులు నాగఫణి కిషోర్ శర్మ ఆద్వర్యంలో పూర్ణకుభ స్వాగతం పలికారు. అనంతరం రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. గతంలో దేవాలయాల్లో దీప, దూప నైవేధ్యానాకి నెలకు రూవలం రూ,5000లు ఇస్తుండగా ప్రస్తుతం మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అర్చకుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఈ మొత్తాన్ని పదివేలకు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తుందని తెలిపారు. దేవాదయ భూములు ఆక్రమణలపై ప్రత్యేక తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు కొం డ్రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన విందు కార్యక్రమమంలో పాల్గొన్నారు. ఇక్కడే ప్రజా దర్బార్ నిర్వహించి వారి వద్ద నుండి వినతులును స్వీకరించారు.



ఈ కార్యక్రమమంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, తాహశీల్దార్ భాగ్యలత, మాజీ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు గీదరా ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, శ్రీనివాస రాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ కెడెం అక్కమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు శేషారెడ్డి, ప్రసాద్ రెడ్డి, టిడిపి నా యకులు కసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ధర్మారెడ్డి, వెంకటశివా రెడ్డి, మహబుబ్ బాషా, వీరరాఘవులు, కుమార్ రెడ్డి, శివ, సురేష్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ శుభ పరిణామం

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



ఆధునిక ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా తెలుగు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని జి ల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. జిల్లా తెలుగు జర్న లిస్టు ఫోరం జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఏడురోడ్ల కూడలిలో 500 మట్టి గణపతి విగ్రహాలను ఎస్పీ పంపిణీ చేశారు. ముందుగా అర్చక సమా ఖ్య జిల్లా అధ్యక్షులు విజయ్ బట్టర్ స్వామి గణపతి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్పీ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలు పంచిపెట్టారు. మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగు జర్నలిస్టు ఫోరం జిల్లా కన్వీనర్ ఉప్పు శ్రీకాంత్, అన్నమయ్య జిల్లా కన్వీనర్ రఘు, కోకన్వీనర్ కృష్ణ, ఎల క్ట్రానిక్ మీడియా కన్వీనర్ బండారు కిశోర్, కోకన్వీనర్ బి.రామచంద్ర, సలహాదారులు సుధీర్, యూనియన్ నాయకులు, సుధీర్, జార్జ్, అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్షులు రామ్, మహేష్, విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు మస్తాన్, రాయల్, ఏపీ బేవరేజెస్ రాష్ట్ర సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు పాలగిరి దర్బార్, తోటి ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**రాయచోటి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

పట్టణంలోని కడప రోడ్డు అన్నమయ్య దూదేకుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం పొందిన సందర్భంగా శుక్రవారం రాయచోటి పట్టణం దూదేకుల సంఘం కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా బృందం పాలగిరి దర్బార్‌ను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో పాలగిరి ముందంజలో ఉన్నారన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, దూదేకుల సంఘం నాయకులు పూలమాలలతోనూ, దుశ్శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ అనుకూల గణపతి విగ్రహాల తయారీలో మాసాపేట విద్యార్థులు

**రాయచోటి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

స్థానిక మాసాపేట సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వినాయక విగ్రహాలను తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు శెట్టెం ఆంజనేయులు సారథ్యంలో ఈ విగ్రహాలను విద్యార్థులు తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ఆంజనేయులు తెలిపారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ అనుకూల వస్తువులను ఉపయోగించడంలో మెలకువలు తెలుసుకోవడం మంచిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్‌రెడ్డి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు జగదీశ్వరయ్య పిల్లలకు కావాల్సిన శిక్షణ అందించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరూ పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తారని ప్రజ్ఞ్తి చేశారు.





















## నిమజ్జనాలకు చెరువులను పరిశీలించిన తహశీల్దార్

**మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**



వినాయకుని నిమజ్జనాలు జరపడానికి మదనపల్లె పరిసరాల్లో ఉన్న చెరువులను తహశీల్దార్ ఖాజాబీ సిబ్బందితో కలసి తనిఖీ చేశారు. మండలంలోని సిటిఎం రోడ్డు తట్టివారిపల్లె వద్ద లింగిశెట్టిచెరువు, స్వామిచెరువు, నేరేళ్ళ చెరువు, వినాయకుని కుంటలను శుక్రవారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. చెరువుల్లో నీటిలోతు, స్థాయిని తెలుసుకొని వివరాలను సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు అందజేశారు.

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి



**వేంపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ః**

విజయవాడ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం వెంటనే రూ.5వేల కోట్లు విడుదల చేయాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విజయవాడ నగరం ఏపీకి గుండెకాయ అని, సాంస్కృతిక రాజధాని అన్నారు. బుడమేరు వరద, కృష్ణమ్మ వరద, కొండ చరియలు విరిగి పడడం ముప్పేట దాడి వల్ల కనీవినీ ఎరుగని నష్టం వాటిల్లిందన్నారు. 33మంది మృతిచెందగా 2.05లక్షల మంది రైతులు నష్టపోయారని, 3756కిలోమీటర్ల మేర రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇక్కడి పరిస్థితులను చూసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఇది జయప్రళయం అని చెప్పారన్నారు. కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం విజయవాడ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి రూ.5వేల కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. సహాయ కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజల ఇబ్బందులు పట్టించుకోకపోవడం దారుణం

**వేంపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ః**



వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రధాన రహదారితో పాటు పలు చోట్ల పశువులు రోడ్లపై తిష్ట వేస్తున్నాయని, అయినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. కుక్కలు పట్టించడంలో కూడా అధికారులు కక్కుర్తి పడుతున్నారన్నారు. 100 లోపు కుక్కలు పట్టించి 300పైగా కుక్కలు పట్టించినట్లు బిల్లులు చేసుకోవడం వారి అవినీతిని నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు.

## శ్రీచైతన్యలో ముందస్తు వినాయక చవితి వేడుకలు

**వేంపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ః**




వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు జీవితంలో అంతర్భాగం అన్నారు. పర్యావరణ హితం కోసం మట్టితో చేసిన గణపతులను పూజించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి చెక్కును అందించిన రిటైర్డ్ ఈవో

**వేంపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ః**



విజయవాడ వరద బాధితుల కోసం రూ.55వేల చెక్కును వేంపల్లె లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన రిటైర్డ్ ఈవో ప్రతాప్ అందించారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని కలిసి ఆయన కలిసి ఈ మొత్తాన్ని వరద బాధితులకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయంగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ ఛైర్మన్ జి.వి.రమణ, టీడీపీ నాయకులు దేశం సుబ్బారెడ్డి, పోతిరెడ్డి శివ, తదితరులు ఉన్నారు.

## తంగేడుపల్లెలో గ్రామసభ

**వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ః**



వీరపునాయునిపల్లె మండలంలోని తంగేడుపల్లె గ్రామం వద్ద గల పాపాఘ్ని నదిలో ఇసుకరీచ్ ఏర్పాటు గురించి బహిరంగ సభను జిల్లా కలెక్టరు లోతేటి శివశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇక్కడ ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేస్తే గ్రామాభివృద్ధి కోసం రూ.కోటి నిధులు వస్తాయని, దీంతో గ్రామాన్ని అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. అదే విధంగా ఇసుక రీచ్‌లో యంత్రాల ద్వారా ఐదు అడుగుల లోతు వరకు ఇసుక తీస్తారని ఆయన గ్రామప్రజలకు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే వచ్చే సమస్యలను కలెక్టరుకు వివరించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని కలెక్టరు తెలిపారు. అయితే పాపఘ్ని నది వెంబడి ఉన్న పొలాలకు చెందిన రైతులు ఇక్కడ ఇసుక రీచ్ ఏర్పాటు చేయడం వల్ల పాపఘ్ని నదిలో ప్రవహించే నీరు తమ పొలాల పైకి వస్తుందని, తాము తీవ్రంగా నష్టపోతామని తెలిపారు. గతంలో కూడా తమ భూములు కోతకు గురై తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. ఆ విధంగా జరగకుండా ఉండాలంటే ముందుగా రక్షణగోడను నిర్మించాలని డిమాండ్ చేశారు. కలెక్టరు మాట్లాడుతూ ఇసుకరీచ్ వల్ల గ్రామానికి వచ్చే నిధులతో రక్షణగోడ నిర్మించేందుకు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దారు, ఎంపీడీవో, మైనింగ్, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గులాబీరంగు పురుగు నివారణతో అధిక దిగుబడులు సాధ్యం

**వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ః**



ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తిపంటలో గులాబీరంగు పురుగు నివారణతోనే అధిక దిగుబడులు సాధ్యమని ఊటుకూరు కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శిల్పకళ తెలిపారు. మండలంలోని కొమ్మద్దిలో శుక్రవారం కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులతో కలిసి ఆమె పత్తి పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తిపంటకు గులాబీ రంగు పురుగు ఆశించిందన్నారు. పంటవేసిన 60రోజుల నుండి పంటలో కాయతొలిచే పురుగు, ముఖ్యంగా గులాబీరంగు పురుగు రాకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి శివశైలజ, రైతు సేవా కేంద్రం సిబ్బంది గురునాయక్ రైతులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి భూ ఆక్రమణలపై మంత్రికి ఫిర్యాదు

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



మండలంలోని వెల్లటూరు గ్రామంలో వెలసిన శ్రీచెన్నకేశవ స్వామి భూమిని కొందరు దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని వెల్లటూరు గ్రామస్థులు మరియు భక్తులు దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతిపత్రం పంపారు. పురాతన దేవస్థానమైన చెన్నకేశవ స్వామి ఆలయాన్ని 2021లో రూ.28లక్షలతో దేవాదాయశాఖ నిధులు మరియు ప్రజలు, భక్తులు సహకారంతో రూ.కోటికి పైగా వెచ్చించి గ్రామస్థులు పునర్నిర్మించుకున్నారు. ఈ దేవాలయానికి సంవత్సరం ఆదాయం రూ.50వేలు కూడా రావడం లేదని అక్కడ పనిచేసే సిబ్బందికి వేతనాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని వారు వాపోయారు. ఈ ఆలయానికి సర్వే నెంబరు 192లో 41 సెంట్లు, 193/2లో 38 సెంట్లు, 174లో 80 సెంట్లు విస్తీర్ణం గల భూమి ఉంది. ఈ భూమి పులివెందుల ప్రధాన రహదారికి పక్కన ఉండడంతో ఈ భూమిని కబ్జా చేసి కొందరు అక్రమ కట్టడాలు నిర్మించారు. మరికొందరు ఇటీవల నూతన నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆలయ అధికారి వారిని నిలువరించే ప్రయత్నం చేసినా వారు దౌర్జన్యంగా కట్టడాలు కట్టేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఇక్కడ సెంటు దాదాపు రూ.15లక్షలు పలుకుతోందన్నారు. అక్రమ కట్టడాలను అడ్డుకునేందుకు గ్రామస్థులు ప్రయత్నించగా వారిపై ఆక్రమణదారులు బెదిరింపులు, దౌర్జన్యాలకు దిగుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని వలన గ్రామంలో శాంతిభద్రతల సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి సత్వరం తగు చర్యలు తీసుకొని దేవస్థానం భూములను కాపాడాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ఇసుక రీచ్‌లు ప్రారంభించిన మంత్రి మండిపల్లి

**ఒంటిమిట్ట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

రాజంపేట నియోజకవర్గం రాజంపేట మండల పరిధిలోని ఆర్.బుడుగుంటపల్లె వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన 3 ఇసుక రీచ్‌లను శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఒంటిమిట్ట మండల టీడీపీ నాయకులు శాలువాలు వేసి, పూలమాలతో మంత్రిని సత్కరించారు. నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.నరసింహులు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యవర్గ సభ్యుడు అడ్వకేట్ రామ్దాస్ టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్వకేట్ గాదె ఆదినారాయణరావు, ఒంటిమిట్ట మండల టీడీపీ సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, మామిళ్ల రామకృష్ణయ్య, మామిళ్ల శ్రీహరి, రాజంపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ, పెద్దపెరూర్ నాయకులు దున్నుతల రఘురాంరెడ్డి, షాదీఖానా మాజీ అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా, బాల మునయ్య, గొల్లపల్లె, టీడీపీ నాయకులు వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యా హక్కు, ర్యాగింగ్ చేయడం చట్ట రీత్యా నేరం

**కడప లీగల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

కడప నగరం ఆదిత్య కల్యాణ మండపంలో శ్రీ వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు, ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫక్రుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యాహక్కు చట్టం, ర్యాగింగ్ చేయడం చట్ట రీత్యా నేరమని తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద మహిళా డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ ఆర్.మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ డా.మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపల్, లెక్చరర్లు వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**రామాపురం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు ఘాట్‌లో ఉన్న శివాలయం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటరు, కారు ఢీకొని స్కూటరిస్టు రెడ్డిపీర్(24) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్‌రెడ్డి తెలిపారు. గువ్వల చెరువుకు చెందిన రెడ్డిపీర్ సాయంత్రం స్కూటీలో ఘాట్‌పైకి వెళ్తుండగా శివాలయం వద్దకు రాగానే కడప వైపు నుంచి వస్తున్న కారు స్కూటరును ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వినాయక విగ్రహాలు

**బద్వేలు, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :**



బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ సీఐ నాగభూషణం, ఎస్ఐ శ్రీకాంత్ లు ప్రజలకు విగ్రహాలు పంపిణీ చేశారు. బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి వినాయక చవితికి విగ్రహాలను పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటుకుంటున్నారని సీఐ నాగభూషణం బొమ్మన ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందించారు. మట్టి వినాయక విగ్రహాల ప్రతిమలు మాత్రమే పూజలు చేయాలని దీని వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. బొమ్మన ఫౌండేషన్ ఛైర్మన్ బొమ్మన సుబ్బరాయుడు సహకారంతో బొమ్మన ఫౌండేషన్ డైరెక్టర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్‌లు ఈకార్యక్రమాన్ని చేపట్టి ఇంతమందికి విగ్రహాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. బొమ్మన విజయ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి వినాయక చవితికి బొమ్మన ఫౌండేషన్ సహకారంతో కడపలోను, బద్వేలులోను వేలాదిమందికి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నారని ఫౌండేషన్ డైరెక్టర్ విజయ్ అన్నారు. వినాయక చవితి వచ్చిందంటే పండుగ సిరులు కురుస్తాయనే నమ్మకంతో సామాన్యుడి నుంచి ధనవంతుడి వరకు ఈ పండుగను జరుపుకుంటారని అయితే మట్టి విగ్రహాలను పూజించడం వలన పర్యావరణానికి హాని జరగకుండా ఉంటుందని, ప్రతి పేదవారికి, ప్రతి ఒక్కరికీ ఈ విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీనికోసం ఫౌండేషన్ ప్రతి ఏటా కృషిచేస్తూ ప్రతి ఇంటికి విగ్రహాన్ని అందించేందుకు కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మన ఫౌండేషన్ సభ్యులు శేఖర్‌రాయల్, సిటిమ్యాన్ శ్రీను, మనోజ్, అశోక్‌కుమార్‌రెడ్డి, రామసుబ్బయ్య, సునీల్, పందు, జయసింహ, వల్లంకొండు సూర్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంసాగర్ మత్స్యకారులకు మార్కెటింగ్ కోసం స్థలం కేటాయించాలి

**బ్రహ్మంగారిమఠం, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :**



బ్రహ్మంసాగర్‌లో చేపలు పట్టి అమ్ముకుని జీవనం సాగించే మత్స్యకారులకు మార్కెటింగ్ చేసుకొనుటకు 15 సెంట్లు స్థలం కేటాయించాలని మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ (డిడి) కె. శాంతి, బెస్త సంఘం నాయకులు బోలా శ్రీనివాసులు కోరారు. ఈ సందర్భంగా బోలా శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రహ్మంసాగర్‌లో చేపల వేట చేసుకునేందుకు స్థానికంగా ఉన్న మత్స్యకారులకు గతంలో 37 మందికి ప్రభుత్వం లైసెన్స్‌లు మంజూరుచేయగా, ఇంకా 30 మంది లైసెన్స్‌లకోసం దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. స్థానికంగా మత్స్యకారులు మార్కెటింగ్ చేసుకునేందుకు స్థలం లేక ఎవరి ఇంటివద్ద వారు చేపల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు. మత్స్యకారుల జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. మత్స్యకారుల జీవనం కోసం గతంలో 15 లక్షల చేప పిల్లలను బ్రహ్మంసాగర్‌లో వదలడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రహ్మంసాగర్‌లో చేపల వేట చేసుకునేందుకు కొత్తవారికి లైసెన్స్‌లు మంజూరు చేసి మార్కెటింగ్ చేసుకునేందుకు స్థలం కేటాయించాలని ఆయన అధికారులను కోరినట్లు తెలిపారు.

## వాడ వాడలా ఘనంగా గణేష్ ఉత్సవాలు ప్రారంభం

**పెనగలూరు,సెప్టంబర్06,ప్రభాతవవార్త :**

మండలంలోని అన్ని గ్రామాలకు గణనాథుడు విచ్చేశాడు. యువత ఎంతో ఉత్సాహంతో ఆటపాటలతో డీజేలఉ కేరింతలతో బాణా సంచాలు కాలుస్తూ వినాయకుడికి ఘన స్వాగతం పలికారు. తొలి పూజలు అందుకునే వినాయకుడిని ఉత్సవాలు, ఎటువంటి గొడవలఉ లేకుండా జరుపుకోవాలని మండల ఎస్ఐ రవి ప్రకాశ్ తెలిపారు.

## జేఎన్‌టీయూ కళాశాలలో మట్టి విగ్రహాలు పంపిణీ

**కలికిరి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.కె.అపర్ణ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అనే ఒక మంచి ఉద్దేశంతో మనం చేసే వినాయక చవితి ఉత్సవాల పర్యావరణాన్ని పరిరక్షించే పద్ధతిలో పండగ జరుపుకోవాలని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ రమణారెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎనీరజ, డిపార్ట్‌మెంట్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక చవితికి వినాయకుని విగ్రహాలు వితరణ

**కలికిరి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



అందే కురవపల్లికి చెందిన కీర్తిశేషులు బాబు కుమారుడు దినకర్ కలికిరి కె.రెడ్డివారిపల్లె గ్రామానికి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్రకుమార్‌రెడ్డి చేతుల మీదుగా గ్రామంలోని యువకులకు విగ్రహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రహంతుల్లా, షాహూర్, మదన, శ్రీనివాసవర్మ, మేస్త్రీ, సిద్దప్ప, శివయ్య, వెంకట నారాయణరెడ్డి, రాజారెడ్డి, గుండారెడ్డి, ప్రసాద్, చిన్నమాలపల్లి యువకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో వ్యవసాయం సులభతరం

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



ప్రకృతి వ్యవసాయం చేసే సిబ్బంది శుక్రవారం ఎంసీఏ బుల్లయ్య బాల్‌రెడ్డిపల్లె పంచాయతీలో రామిరెడ్డి రత్నమ్మ అనే రైతు ప్రకృతి వ్యవసాయంలో ప్రధాన పంట కంది అంతర పంటగా గోంగూర పాలకూర, చుక్కాకు ముల్లంగి టమోటా బెండ మటిక, మిరప ఆముదం, మన ఇంటికి సరిపడా కాయగూరలు ప్రకీతి వ్యవసాయంలో జీవామృతం పెరుగుదలకు తెగులుకు కషాయాలు నియమాత్రం బ్రహ్మాస్త్రం అజ్ఞాస్తము వావిలాకు కషాయం రాజులేని సూత్రాలు పసుపు, తెలుపు పల్లాలు లింగాకర్షక బుట్టలు పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువ. ప్రకృతి వ్యవసాయంలో ప్రతి రైతు అలవాటు పడాలని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఎంసీఏ బుల్లయ్య, ఐసీఆర్పీ రత్నమ్మ హాజరయ్యారు.

## అంగన్వాడి పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

**ఖాజీపేట, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండల పరిధిలోని రంగాపురం-1 అంగన్వాడి సెంటర్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టు భర్తీకి ధరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రంగాపురం-1 అంగన్వాడి హెల్పర్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. జనరల్ కేటగిరికి చెందిన ఆసక్తి గల అభ్యర్థినిలు ధరఖాస్తులను ఈనెల 17వ తేది సాయంత్రం 5గంటల లోపు మైదుకూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## పోషకాహార మాసోత్సవాలు

**ఖాజీపేట, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



ఖాజీపేట మండలం, ఖాజీపేట సెక్టార్‌లోని ఖాజీపేట-2 అంగన్వాడి కేంద్రం, బి.కొత్తపల్లె నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు రక్తహీనత నివారణకు మనం భుజించే ఆహారంలో పాలు, పండ్లు, అందుబాటులో ఆకుకూరలు, కూరగాయలను, చిరుధాన్యాలను ఉపయోగించాలని తెలియజేవారు. అలాగే పిల్లలకు 6నెలల నుండి అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలని, పిల్లల పోషణస్థితిని తల్లిదండ్రులు తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పి.భారతి, శ్రీదేవి, జ్యోతి, చంద్రకళ, సత్యవతమ్మ పాల్గొన్నారు.

## ఎస్సార్‌ఐటీలో గెస్ట్ లెక్చర్

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**




సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం నాడు ఎన్ఐటీ, తిరుచినాపల్లి ఈసీఈ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి. చంద్రబాబు నాయక్ గారిచే "ఛాలెంజెస్ అండ్ ఇనోవేషన్ ఆఫ్ ఫిజికల్ డిజైన్ ఇన్ వీఎల్ఎస్ఐ టెక్నాలజీ" అనే అంశం పైన బీటెక్ ఫైనలియర్ ఈసీఈ విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ నిర్వహించబడిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. చంద్రబాబు నాయక్ విద్యార్థులకు ఫండమెంటల్స్ ఆఫ్ వియల్‌యస్ఐ గురించి తెలుపుతూ దీనివలన బిటెక్ మరియు ఎమ్‌టెక్ విద్యార్థులకు వియల్‌యస్ఐ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, భవిష్యత్తు కాలానికి వియల్ఎస్ఐ డిజైన్‌లోఉన్న ఛాలెంజెస్ గురించి వివరంగా తెలియజేశారు. అనంతరం ఈసీఈ హెచ్ఓడి డా.శివ మాట్లాడుతూ ఈసీఈ విద్యార్థులు కోర్ బాక్స్ మీద ఆధారపడి, దానికి సంబంధించిన వీఎల్‌సీఐలో జాబ్స్ సులభంగా పొందడానికి, స్థిరంగా ఉండటానికి ఈ గెస్ట్ లెక్చర్ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, గెస్ట్ లెక్చర్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## వివిధ కేసుల్లో అక్రమంగా తరలిస్తున్న

## మద్యాన్ని నిర్వీర్యం చేసిన పోలీసులు

**ముద్దనూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

స్థానిక ముద్దనూరు అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ నందు గతంలో వివిధ కేసుల్లో 24కేసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానివి, మరొకటి ఇతర రాష్ట్రానిక చెందిన మద్యాన్ని మొత్తం 25కేసులను శుక్రవారం నాడు ఎక్సైజ్ ఎస్ఈ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ముద్దనూరు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఈ మద్యాన్ని నిర్వీర్యం చేశారు. ఖాళీ సీసాలను భూమిలో పాతిపెట్టారు. అదేవిధంగా ఎవరైనా అక్రమ మద్యాన్ని తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నాయుడు, ఎస్ఐ శివప్రసాద్, సివిల్ ఎస్ఐ మైనుద్దీన్ పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాన్ని పూజించాలి-డీఈ దస్తగిరి

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాన్ని పూజించాలని మున్సిపల్ డీఈ దస్తగిరి తెలిపారు. శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డులోని సీఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజ్మెంట్ వారు, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వారు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పండుగను ఆనందోత్సహాలతో నిర్వహించుకోవాలని, అందులో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కలిగిన విగ్రహాలను పూజించి, వాటి ద్వారా కాలుష్యాన్ని కలిగించకుండా, కేవలం పర్యావరణ హితమైన మట్టి వినాకయ విగ్రహాలను పూజించాలనే ఉద్దేశంతో సీఎంఆర్ షాపింగ్ మాల్ వారు ముందుకు వచ్చి దాదాపు 6000మందికి ఈ ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించడం, ఈ కార్యక్రమంలో మన పురపాలక సంఘాన్ని భాగస్వామ్యం చేయడం ఆనందకరమని వివరించారు. ప్రజలందరూ పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను విస్మరించి, మట్టి గణపయ్యను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శ్రీధర్, సీఎంఆర్ షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంజీవరెడ్డి పల్లెలో చోరి

**దువ్వూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సంజీవరెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున మారెళ్ల రామసుబ్బారెడ్డి ఇంటిలో చోరి జరిగినట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు. రామసుబ్బారెడ్డి ఇంటిలో నిద్రపోతుండగా వెనుకవైపు నుండి తలుపులు పగులగొట్టి ఇంటిలోకి వెల్లి అల్మారాలో ఉన్న నల్లపూసల దండ, సవరాలు, కమ్మలు, రెండు జతల వెండి గొలుసులు, 6వేల నగదును చోరి చేసినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ యాదవ్, ఏఎస్ఐ రామ్మూర్తి, క్లూస్ టీం పరిశీలించారు. రామసుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## వరద బాదితులకు పందిళ్లపల్లె యుపిఎస్ విద్యార్థులు సహాయం

**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 06,ప్రభాతవార్త:**



మండలంలోని పందిళ్లలపల్లె ఎమ్‌పియూపి ప్రైమరీ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు విజయవాడలో వరధ భాదితులకు సిఎం రీలీఫ్ ఫండ్కు 7550 రూపాయలు డిడి రూపంలో జమచేశామని డిడి మండల విద్యాశాఖ అధికారి వెంకటసుబ్బయ్య చేతికి అందజేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు తెలిపారు. విజయవాడ ప్రాంతంలో వరద బీబత్సం చేసిందని ప్రతి ఒక్కరు మానవతా దృక్పదంతో అందరు సహాయం చేయాలని ఆయన కోరారు. ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి మానవతా దృక్పదంతో ముందుకు రావాలని వరద బాధితులను ఆదుకోవాల్సిన భాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ బాబు,సుజాత,గంగాధర,నాగార్జున,శిరీషా విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి కంపచెట్ల తొలగింపు



**పోరుమామిళ్ల రూరల్ సెప్టెంబరు 06 ప్రభాతవార్త :**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహ ప్రతిమల నిమజ్జనాకై మండలంలోని మల్లకత్తువ వద్ద దారిలో ఏపుగా పెరిగిన కంపచెట్లను పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో తొలగించారు. దీంతో విగ్రహాలను తీసుకెళ్లే వారికే కాకుండా పాదచారులు, ద్విచక్ర వాహనదారులకు వెళ్లేందుకు మార్గం సలభమైందని పలువురు పేర్కొన్నారు. తన సొంత నిధులతో కంప చెట్లను తొలగించిన సర్పంచ్ సుధాకర్ సేవలను పలువురు కొనియాడారు.

## గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :**



పట్టణంలోని గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రజలకు శుక్రవారం ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ విగ్రహాలను పంపిణీ చేసేందుకు ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐలు సత్యనారాయణ, రవికుమాలు హాజరై పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పర్యావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి రంగులు లేకుండా మట్టి విగ్రహాలను అందించడం మంచి విషయమని, ప్రతి ఒక్కరూ పర్యావరణ హిత మట్టి విగ్రహాలను పూజించడం మంచిదని తెలిపారు. మున్ముందు సేవాఫౌండేషన్ కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ ,ఎస్ఐలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొలపర్తి ఆశ్రిత, పేరూరు వెంకట సత్యనారాయణ గుప్తా, రాఘవేంద్ర, సురేష్, సుబ్బరాయుడు, ఓబయ్య, నరసింహాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఫిర్యాదుల పరిష్కారానికి గట్టి చర్యలు

చెన్నూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో వినియోగదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా విద్యుత్‌కు సంబంధించిన అన్ని సేవలను ప్రజలకు అందించేందుకు సిబ్బంది పని చేయాలని జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ రమణ అన్నారు. శుక్రవారం చెన్నూరు సబ్‌స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లను వద్దకు వెళ్లి అక్కడ ఉన్న వాటిని పరిశీలించి విద్యుత్ సిబ్బందికి తగు సూచనలను, సలహాలను ఇచ్చారు. అనంతరం ఆయన చెన్నూరు మండల అధికారులు, సిబ్బందితో చెన్నూరు విద్యుత్ కార్యాలయంలో సమావేశమై పలు విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ప్రజలకు ఫిర్యాదులన్నీ సేవలే లక్ష్యంగా తామంతా పనిచేయాలని తెలిపారు. అలాగే ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన వారికి సూచించడం జరిగింది. వినియోగదారులు సంస్థ ద్వారా సర్వీస్‌పొంది మీటర్ ద్వారానే విద్యుత్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని, వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని వారిని ఆదేశించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని వారికి తెలియజేశారు. వినాయక చవితి సందర్భంగా పందిళ్ల వద్ద విద్యుత్ భద్రతా నియమాలపై విధిగా పాటించే విధంగా ఆర్గనైజర్లతో సమావేశాలు ఏర్పరచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా అధికారులు సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యుత్ సిబ్బంది వినియోగదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించి సంస్థపై ప్రజలలో సంతృప్తికరస్థాయిని పెంచాలన్నారు. అలాగే విధుల్లో అలసత్వం వహించేవారిపై శాఖపరమైన చర్యలు తప్పవని గట్టిగా అధికారులను సిబ్బందిని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కడప డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ రామలింగారెడ్డి, జూనియర్ ఇంజనీర్ల స్రవంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించండి

చిన్నమండెం, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :



పర్యావరణ కాలుష్య రహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా భక్తితో పాటు మానసిక ఆరోగ్యం సిద్ధిస్తాయని ఎన్ఎస్ఎస్ పిఒ నాగనవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ముందస్తు వినాయక చవితి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం ద్వారా చెరువు మట్టిలో ఆమ్లజని స్థాయి పెరగడం ద్వారా జలచర జీవులు, మొక్కలకు పర్యావరణం ఎటువంటి హాని జరగదని విద్యార్థులకు తెలియజేశారు. 6వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు సహజ రంగులు, బంకమట్టితో వినాయక ప్రతిమలను తయారీ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే ప్రిన్సిపాల్ రమేష్ గ్రామస్థులకు ఉచిత సహజ ప్రతిమలను అందజేశాఆరు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ సుబ్బరాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిన్నమండెం, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :

మండలంలోని పడమటికోన గ్రామం నాగూరువాండ్లపల్లెకు సమీపంలోని హంద్రీనీవా కెనాల్‌లో శుక్రవారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా ఆ గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఇసుకను తరలిస్తున్న నాగూరువాండ్లపల్లెకు చెందిన ట్రాక్టర్‌ను పట్టుకొన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నందున కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘురామయ్య తెలిపారు.

## పల్లెలకు వినాయక విగ్రహాలు పంపిణీ

పీలేరు, సెప్టెంబరు 06 ప్రభాతవార్తః



అసలే స్వార్థంతో తన పని తాను చేసుకుపోతున్న రోజులలో తండ్రిమీద అభిమానం, నల్లారి కుటుంబం అండతో ఉద్యోగాలలో స్థిరపడిన కలికిరి మండలం అండేకురవపల్లెకు చెందిన దినకర్ తమ తండ్రి మ రణించిన అనంతరం జ్ఞాపకార్థంగా నల్లారి కుటుంబం అండతో మాజీ సర్పంచి నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్ర కుమార్‌రెడ్డి చేతులు మీదుగా గ్రామంలోని యువకులు విగ్రహాలు కొనుగోలు చేసి ఉచితంగా అందజేయం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రహంతుల్లా, వ్యాపారస్తులు షాహుల్, మదన, ఎస్టీ నాయకులు శ్రీనివాసవర్మ, మేస్త్రీ సిద్దప్ప, తెదేపా నాయకులు శివయ్య, వెంకటనారాయణరెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్, చిన్నమాలపల్లె యువకులు మేస్త్రీ గురవయ్య, మోహన, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైలు నందు ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు

పీలేరు, సెప్టెంబరు 06 ప్రభాతవార్తః



స్థానిక సబ్‌జైలు నందు శుక్రవారం లయన్సుక్లబ్, ఐఎంఏ పీలేరు వారి ఆధ్వర్యంలో ఖైదీలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారి మిత్ర బందం కలిసి ఖైదీలను పరీక్షించి వారికి ఉన్న ఆరోగ్యసమస్యలు వ్యక్తిగతంగా తెలుసుకుని వారికి కావలసినటువంటి మందులు అందించారు. ఈకార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, లయన్సుక్లబ్ ప్రెసిడెంట్ పామిడి మహేష్, కార్యదర్శి విజయ్‌భాస్కర్‌రెడ్డి, కోశాధికారి చెంగయ్య, డాక్టర్‌లు ఈశ్వరసురేంద్ర, శ్రీనివాసగుప్త, శ్రీనివాసనాయక్, అబీద్‌ఖాన్, యల్లయ్య ఉదయ్ కిరణ్, సబ్‌జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం..!

పీలేరు, సెప్టెంబరు 06 ప్రభాతవార్తః



శ్రీవినాయకచవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సాయిబాబా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. శ్రీవినాయక చవితి పర్వదినం సందర్భంగా నాలుగురోడ్ల కూడలిలో ప్రత్యేక పూజలు చేసి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వినాయకచవితి పండుగ సందర్భంగా 2వేల విగ్రహాలచొప్పున పంపిణీ చేస్తామన్నారు. మట్టి విగ్రహాలను పూజించడం వలన పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని సాంప్రదాయబద్ధంగా సంతోషంగా అందరూ పండుగ జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి ఆవినాయకస్వామి ఆశీస్సులు ఉండాలని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు ప్రభాకర్‌రాజు, వీరయ్య, రాజా, శ్రీనివాసులు, తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

పీలేరు, సెప్టెంబరు 06 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ శుక్రవారం కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దొడ్డిపల్లెలో డ్వాక్రా మహిళలకి మీకు తెలుసా? హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి, ఎయిడ్స్ ఎలా వస్తుంది ఎలా రాదు హెచ్ఐవి స్థితిని ప్రారంభంలోనే తెలుసుకుని జాగ్రత్తలు తీసుకోకపోతే ఎయిడ్స్ దశకు చేరే అవకాశం ఉంటుందని హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు పట్ల వివక్ష చూపరాదని హెచ్ఐవి ఎయిడ్స్ క్షయ వ్యాధి సుఖవ్యాధులను నియంత్రించడంలో కండోమ్ ముఖ్య పాత్ర హెచ్ఐవి, ఎయిడ్స్ ప్రివెన్షన్ ఏటీ 2017 ఏఆర్‌టీ మందులు ఏపీ ఎస్ఏసీఎస్ ఏపీపీ టోల్‌ఫ్రీ నెంబరు 1097కు ఫోన్‌చేస్తే హెచ్ఐవిపై ఎక్కువ విషయాలు తెలుసుకోవచ్చుఅని మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర, సుగుణ, అంగన్‌వాడీ కార్యకర్త శ్రీమతి, కోర్ సిబ్బంది రాజమ్మ, రెడ్డిరాణి, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకునికి భార్య వియోగం

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



మదనపల్లె జనసేన నాయకుడు శ్రీరామ రామాంజనేయులు భార్య నళిని శుక్రవారం మృతి చెందారను. సమాచారం అందుకొన్న మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి సమయాల్లోనే గుండె ధైర్యంతో ఉండాలని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.

## కనీస వేతన జీఓ 11ను సవరించండి,
# కార్మికుల వేతనాలు పెంచండి

యర్రగుంట్ల, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



ఏపీ లోని 66షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల చేయాలని ఏపి కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాల వేతనాల సమస్య మీద ముద్రించిన కరపత్రాలను ఎర్రగుంట్లలోని సంఘ కార్యాలయంలో విడుదల చేశారు. 5ఏళ్లకు ఒకసారిను సవరించి కనీస వేతనాలు పెంచుతూ నూతన జీవో విడుదల చేయాల్సి ఉండగా కాలపరిమితి ముగిసి 8ఏళ్ల దాటినా నేటికి జీవో సవరణ జరగక వేతనాలు పెరగక రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్మికులు తీవ్ర అసంతృప్తిలో నిరాశలో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి 5ఏళ్లకు వేతన సవరణ ఉంటుందని కానీ అతి తక్కువ వేతనాలు పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు మాత్రం 13ఏళ్లుగా ఎటువంటి సవరణకు, పెంపుదలకు నోచుకోలేదన్నారు. గత 10సంవత్సరాల్లో 3 సార్లు కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్‌లు, సభ్యులు మారారని కానీ ఈ సలహా మండలి కూడ కార్మికుల వేతనాల గురించి ఆలోచించకపోవడం బాధాకరం అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా కార్మికుల కనీస వేతనాలను పెంచి కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుతున్నామన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం..

యర్రగుంట్ల, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమీషనర్ రామకృష్ణయ్య పేర్కొన్నారు. మన ఊరికోసం టీం, మల్లు ఫౌండేషన్ మరియు జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తే విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా వినాయక చవితి సందర్భంగా పట్టణంలో 101 మట్టి విగ్రహాలు, పలు రకాల మొక్కలను పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మట్టి విగ్రహాలను, మొక్కలను మున్సిపల్ కమీషనర్ రామకృష్ణయ్య, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ మల్లు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సంధబ్బంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలు వాడి పర్యావరణాన్ని మనమే సంరక్షించుకోవాలని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా ప్రతి ఒక్కరూ వినాయక చవితి నిర్వహించుకుంటారని, ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని తెలిపారు. అలాగే పర్యావరణంలోని కాలుష్యాన్ని నియంత్రించాలంటే తప్పనిసరిగా చెట్లను విరివిగా పెంచాలని, ఈ కారణంగానే మట్టి విగ్రహంతో పాటు ఒక మొక్కను కూడ ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మల్లు రంగారెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి, యుధిష్టర్, అనిల్‌రెడ్డి, పవన్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం

ముద్దనూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



మండలంలోని బడుగువారి పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన పత్తి పంటను మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణా రెడ్డి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మిశ్రమ పంటలు వేయడం వలన చీడపీడల నివారణ తగ్గి భూమి సారవంతమై అధిక లాభాలను పొందవచ్చని రైతులకు సూచించారు. పత్తిలో మిశ్రమ పంటలుగా కంది, అలసంద, ఆముదం, మటిక(గోరు చిక్కుడు), మొక్క జొన్న తదితర వాటిని సాగు చేసినట్లు వ్యవసాయ అధికారికి రైతు వివరించారు. క్రిమి సంహారక మందులు వాడకుండా ద్రవ జీవామృతం తయారు చేసి పంట పొలానికి పిచికారి చేసి పంట బెట్ట సోకకుండా చీడ పీడలు ఆశించకుండా, నేల సారవంతము అయ్యేందుకు, అధిక దిగుబడులు సాధించుటకు వివిధ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తున్నామన్నారు. పంటలను చీడపీడల నుండి రక్షించుకొనుటకు పక్షి స్థావరాలు ఏర్పాటు చేసి రసం పీల్చే పురుగుల ఉధృతి నుండి పంటను కాపాడుకోవడానికి పసుపు రంగు జిగురు అట్టలు, అలాగే బ్లూ రంగు జిగురు అట్టలు పొలములో అమర్చుకున్నట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## గర్భవతులు స్కానింగ్ సేవలు వినియోగించుకోండి

ముద్దనూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ యంత్రం ద్వారా కడుపులోని బిడ్డ యొక్క స్థితిగతులను పరిశీలించి, బిడ్డకు కావలసిన పోషకాలను సమతుల్యంగా అందించవచ్చని జమ్మలమడుగు సుచరిత నర్సింగ్ హోం డాక్టర్ సుచరిత తెలిపారు. ప్రతి నెల క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకొని తల్లికి, బిడ్డకు కావలసిన పోషకాహారాలు కలిగిన ఆకుకూరలు, ఖనిజ లవణాలు కలిగిన ఆహారం తీసుకున్నయెడల తల్లి గర్భములో ఉన్న బిడ్డ పెరుగుదలను గమనించవచ్చని డా.సుచరిత, డా.కరిష్మా గర్భిణీ స్త్రీలకు తెలియజేశారు. ముద్దనూరు ప్రాథమిక కేంద్రంలో ఏర్పాటుచేసిన స్కానింగ్ యంత్రం సేవలను మండల గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ మృతికి సంతాపం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



ప్రసిద్ధ సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ(76) మరణం సాహితీ రంగానికి తీరని లోటని జింకా సుబ్రమణ్యం శుక్రవారం నాడు ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. వడ్డేపల్లి కృష్ణ సినీ రంగంలో ప్రవేశించి పెద్దరికం, భైరవద్వీపం, సోగ్గాడే చిన్ని నాయన లాంటి ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు రాయడమే కాక దర్శకత్వం వహించారు. కరోనా సమయంలో బలగం సినిమాలో నటుడిగా రాణించారు. పదివేల లలిత గీతాలను పరిశీలించి పీహెచ్‌డీ పట్టా పొందారు. డాక్టర్ సి.నారాయణ రెడ్డి వంటి ప్రముఖులతో ప్రశంసలు పొందారు. ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు చేసిన టీవీ సీరియల్‌కు పాటల రచయితగా పనిచేశారు. వడ్డేపల్లి కృష్ణ చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా పాట రచన ద్వారా ఉభయ రాష్ట్రాలలో ప్రసిద్ధుడు. 2006 లో ప్రొద్దుటూరులో పద్మశాలీ అభ్యుదయ సంఘం వారిచే ఘన సన్మాణం పొందారు. వడ్డేపల్లి కృష్ణ మరణవార్త తనకెంతో బాధ కలిగించిందని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## వరద బాధితుల కోసం లక్ష విరాళం అందజేసిన "గన్నే"

రాజంపేట, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



విజయవాడ వరద బాధితులకు ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ రాజంపేట మండల గ్రామీణ అధ్యక్షుడు గన్నె సబ్బునర్సయ్య నాయుడు లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శుక్రవారం అందజేశారు. వరద సహాయక చర్యల్లో పాల్గొన్న సుబ్బనర్సయ్య నాయుడు చంద్రబాబును కలిసి తమ వంతు బాధ్యతగా ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. వరద బాధితుల కోసం విరాళం అందించిన గన్నె సుబ్బనర్సయ్య నాయుడును ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ సంధబ్బంగా గన్నే మాట్లాడుతూ పార్టీలో పార్టీ కుటుంబ సభ్యునిగా తనవంతు బాధ్యతగా తన శక్తి మేర విరాళం అందజేశామన్నారు. గత రెండు రోజులుగా వరద బాధితుల సహాయక చర్యల్లో తాము పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలి

మైదుకూరు రూరల్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:



మైదుకూరు మండలం ఒనిపెంట గ్రామ పంచాయతీ పరిశీలించి పారిశుద్ధ్యం నిర్వాహణ పై నిర్లక్ష్యం ఉండకూడదని ఎంపీడీవో పి.లక్ష్మిదేవి అన్నారు.పారిశుద్ధ్యం నిర్వహణపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు హేమరపాటుగా ఉండకూడదని నిర్లక్ష్యం వీడి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలతో కలిసి భాగస్వాములు అయ్యే విధంగా చూడాలన్నారు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించాలన్నారు వర్షకాలంలో ప్రధాన కూడళ్ల వద్ద ఇంటి పరిసరాలు మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు గ్రామాల్లో మురుగునీటి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వర్షపు నీరు నిలువ లేకుండా తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విస్తరణ అధికారి సుధాకర్ తో పాటు గ్రామ కార్యదర్శిగా మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలినిగా విజయ..

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:



ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని మైదుకూరు కేజీబీవీ ప్రిన్సిపల్ విజయ అన్నారు. కడప కలెక్టరేట్‌లోని సభాభవనంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 79 మందికి పురస్కారాలు అందించారు. జిల్లా కలెక్టరు శివశంకర్, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, డీఈవో అనురాధ, యూనియన్ బ్యాంక్ ఆర్ఎం లక్ష్మీ తులసీలు పురస్కారం అందించి అభినందించారు.

## వరద బాధితులకు మెడికల్ కిట్లు పంపిణీ

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:



సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏపీ ఎన్డీఏ ముస్లిం జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరీఫుల్లా వరద బాధితులను ఆదుకున్నారు. విజయవాడ ఇబ్రహీం పట్నం వరద ముంపు వాసులకు బ్రెడ్డు, పాలు, ప్రభుత్వ మెడికల్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో తుఫాను ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు ప్రజలు భోజనాఉ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఏపీ ఎన్డీఏ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో వరద బాధితులను ఆదుకోవడం జరుగుతోందన్నారు. వరద ముంపు వాసుల కోసం యావత్తు ప్రజలు సంఘ సేవకులు వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్, బాబ్జీ, ఖాదర్, ఆరీఫ్ సొహెల్ పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలతో పూజలు శ్రేయస్కరం

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:



మట్టి విగ్రహాలను ఉపయోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలన వైసీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్ బాబు పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కడప నగరం 23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మీ, వైసీపీ ఇన్‌చార్జి ఐస్‌క్రీం రవిల ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యతగా భావించాలని మట్టి వినాయక విగ్రహాలనుపూజించడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పులి సునీల్‌కుమార్, టీపీ వెంకట సుబ్బమ్మ, పలువురు వైసీపీ నేతలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజించండి : ఎమ్మెల్యే

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిక్షించాలంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి దాతలు ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత నీరుగట్టువారిపల్లె, ఎన్‌టిఆర్ సర్కిల్‌లో టిడిపి నాయకులు కట్టాదొరస్వామినాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం బెంగుళూరు బస్టాండులో తాజ్ హోటల్ యజమాని పఠాన్‌ఖాదర్‌ఖాన్ ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండగను జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల ఊరేగింపును కూడా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. అదే విధంగా హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో కూడా అబూబక్కర్ సిద్దిక్ వినాయక మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జీవి.నాయుడు, కౌన్సిలర్లు గాంధీ, జేసిబి వేణు, పూలకుంట్ల హరిబాబు, అడపా సురేంద్ర, కోణ భాస్కర్, నీలకంఠ, బిల్డర్ వెంకటక్రిష్ణ, డ్యాన్స్ రెడ్డప్ప పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాల అధ్యాపకురాలుకు డాక్టరేట్

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురాలు బి.జలజకుమారికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డునందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగానికి చెందిన జలజకుమారి అనే అధ్యాపకురాలు అసోసియేట్ ప్రెపసర్ సమర్పించిన అంశం అడ్వాన్స్‌మెంటో ఇన్ డాక్యుమెంటు సిమిలేటరి మెజర్‌మెంటు, వెబ్ డాక్యుమెంట్ డెస్టింగ్ అండ్ సెంటిమెంట్ అనాలసీస్ ఫర్ రీజనల్ లాంగ్వేజ్ డాక్యుమెంట్ అనే అంశంపై రీచర్చ్ చేసినందుకు జేఎన్‌టియు కాకినాడ వారు పిహెచ్‌డి డిగ్రీ, డాక్టరేట్ అవార్డు సమర్పించారన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్, అధ్యక్షులు ఎన్.నాగమల్లారెడ్డి, ఛైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు ఆమెను అభినందించారు.

## ఆర్టీసి ఉద్యోగులకు ప్రశాంసాపత్రాలు

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో గత ఆగస్టునెలకు సంబంధించి రీజియన్‌లో ఓఆర్ 72శాతం సాధించి మొదటిస్థానం వచ్చినట్లు డిపో మేనేజర్ ఎం. వెంకటరమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా కెఎంపిఎల్‌లో 5.38తో రీజియన్‌లో రెండవ స్థానం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా డిపోలో ప్రతి ఉద్యోగిని అభినందించడం జరగిందన్నారు. రీజియన్‌లో మొదటిస్థానం వచ్చినందుకు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంను అరెస్టు చేయాలి

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

ఉమ్మడి చిత్తూరు జిల్లా సత్యవేదు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను తక్షణం అరెస్టు చేయాలని అన్నమయ్య జిల్లా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఎం.భాగ్యమ్మ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై ప్రభుత్వం విచారణ జరిపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఆయన గెలుపుకు కృషి చేసిన మహిళలపై అత్యాచారానికి వడిగట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆయనను ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేయించి అరెస్టు చేయాలన్నారు. అదే విధంగా మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎస్.రెడ్డిప్రసన్న, ఎం.గాయత్రి, రేవతి, జానకి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండగకు సర్వంసిద్ధం

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



వినాయకచవితి పండగ సందడి ఆదివారం మదనపల్లె పట్టణంలోని ప్రముఖ ప్రాంతాల్లో కనిపించింది. చిత్తూరుబస్టాండు, నెహ్రూబజార్, ఆర్‌ఆర్‌వీధి, బెంగుళూరు బస్టాండు, ఎన్‌టిఆర్ సర్కిల్, నీరుగట్టువారిపల్లె, టౌన్‌బ్యాంకు సర్కిల్, ఆర్టీసి బస్టాండు సర్కిల్, గొళ్ళపల్లె క్రాస్, నిమ్మనపల్లె క్రాస్, ఈశ్వరమ్మ కాలనీ, నక్కలదిన్నె ప్రాంతాల్లో పండగకు అవసరమైన పండ్లు, అరటిఆకులు, మామిడి ఆకులు, వినాయక విగ్రహాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేయడంలో నిమగ్నమయ్యారు. కొనుగోలుదారులు, వాహనదారులతో ప్రముఖ ప్రాంతాల్లో ట్రాఫిక్ నెలకొంది. శనివారం జరుపుకునే వినాయక చవితి పండగకు మదనపల్లెలో ఎక్కడ చూసినా రద్దీరద్దీగా ఉండడంతో పోలీసులకు సైతం అదుపు చేసేందుకు కష్టమైంది.

## కోర్టులో గంగమ్మకు ఖర్జూరంతో అలంకరణ

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



మదనపల్లె పట్టణంలోని కోర్టులో గంగమ్మకు ఖర్జూర అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుస్మిత్‌సాయి వేకువజామునే అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకాలు చేశారు. ఖర్జూరంతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి నైవేద్య రూపంలో పెట్టిన ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు.


**పాస్‌పోర్టు పోయినది**

మోడ ఆశ, భర్త మోడ కృష్ణనాయక్, డి.నెం.25-23, మాచిరెడ్డిగారిపల్లె, వావిల్లావాడు బిడికి, టి.సుండుపల్లె మం. అన్నమయ్య జిల్లా, పాస్‌పోర్టు నెం. ఎస్6253867, దొరికినచో ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

**CHANGE OF NAME**

I, Kulloru Motagatla Kiran Prasantha Kumar S/o Late Kulloru Motagatla Raju D.No.2/19-3, CSI Compound, near new model high school, Kadapa, YSR Kadapa Dist. A.P-516001. I Have changed my name to (New Name)KULURU MOTAKATLA KIRAN PRASANTH KUMAR S/o Late Kuluru Motakatla Raju. Hence forth then Now I may be called as KULURU MOTAKATLA KIRAN PRASANTH KUMAR.




















# ఇసుక రీచ్ ఏర్పాటు చేసి మా జీవితాలను నాశనం చేయొద్దు

**చక్రాయపేట, సెప్టెంబర్ 06 ,ప్రభాతవార్త:**

మా గ్రామంలో ఇసుకరీ ఏర్పాటు చేసి మా జీవితాలను నాశనం చేయొద్దని మండలంలోని గండి కోవూరు గ్రామ రైతులు కడప డిఆర్ఓ గంగాధర్ గౌడ్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం సాయంత్రం గండికోవూరు పంచాయతీ కార్యాలయం వద్ద పర్యావరణ ప్రజాభిప్రాయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ అభిప్రాయాలు తెలియజేయాలని వీఆర్వో గంగాధర్ గౌడ్ రైతులకు సూచించారు ఇందుకు స్పందించిన రైతులు ఇప్పటికే పాపాగ్ని నదిలో నీళ్ల అడుగంటి ఫిల్టర్లు ఎండిపోయాయన్నారు ఒకొక్క రైతు పంటలను కాపాడుకునేందుకు రెండు మూడు ఫిల్టర్లు వేసి లక్షల అధికారులు ఖర్చు చేస్తున్నారు అయినా వర్షాలు కురానందున పంటలు చేతికి వస్తాయని నమ్మకం కనిపించక భయంతో బతుకుతున్నామన్నారు ఇలాంటి పరిస్థితుల్లో ఇసుకరీ ఏర్పాటు చేస్తే ఉన్న నీళ్ల కుడా ఫిల్టర్లలో రాకుండా పోతాయని పంటలు ఎండిపోతాయని బాపోయారు ఇసుక రీచ్ ని ఏర్పాటు చేస్తే తాము చావనైనా చస్తామని ఇసుకను ఎత్తనివ్వమని కారకండిగా చెప్పారు ఇందుకు



స్పందించిన ఆయన రైతుల వేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ పొల్యూషన్ బోర్డ్ శ్రీనివాస్ పులివెందుల ఆర్డీవో వెంకటేశులు మైనింగ్ డిడి ఇంచార్జ్ రామచంద్ర తాసిల్దార్ విజయకుమారి ఎంపీడీవో సోమశేఖర్ సిఐ నాగరాజు ఎస్సై భాస్కర్‌రెడ్డి పా ల్గొన్నారు.
























## సమస్యల పరిష్కారానికి సహకరించండి



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో మానవతా దృక్పథంతో సహకరించాలని రాజంపేట టీడీపీ ఉపాధ్యక్షుడు కొటాల శివకుమార్, ఎంపీడీవో సురేంద్రనాథ్‌ను కోరారు. గురువారం ఆయన దివ్యాంగుల మండల అధ్యక్షుడు రామాంజులు, టీడీపీ సీనియర్ నాయకుడు రియల్టర్ సాంబశివారెడ్డిలు ఎంపీడీవో మాట్లాడారు. అర్హులైన చాలా మంది నిరుపేద దివ్యాంగులు పింఛను పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి దివ్యాంగుల పెన్షన్లతో పాటు వారి సమస్యలపై దృష్టి సారించారని అధికారులు గ్రామస్థాయిలో సర్వే చేసి పింఛన్లకు సహకరించాలన్నారు. ప్రభుత్వ అధికారులు మానవతా దృక్పథంలో వారికి అండగా నిలబడి వారికి చేయూతనిచ్చి సహకరించాలని కోరారు. ఈ విషయమై ఎంపీడీవో స్పందించి మండలంలోని ప్రతి వికలాంగునికి అన్ని రకాల సహకారం అందించడానికి కృషి చేస్తామని ఇందుకు మీరు ఇస్తున్న సహకారం హర్షణీయమని ప్రశంసించారు.

## పరిసరాల శుభ్రతపై దృష్టి సారించండి



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలో కురుస్తున్న వర్షాలకు దోమలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రతపై దృష్టి సారించాలని ఈఓఆర్డీ దిలీప్ కుమార్‌నాయక్ సూచించారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా ఆయన తంబళ్లపల్లె పురవీధుల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఆయన వెంట కార్యదర్శి సుబ్రమణ్యం, పంచాయతీ సిబ్బంది పద్మ, భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు పోలియో జడ్జీగా జస్టీస్ రామకృష్ణ ప్రసాద్

**కడప లీగల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

కడప జిల్లా కోర్టు పోలియో జడ్జిగా జస్టీస్ జి.రామకృష్ణ ప్రసాద్ నియమిస్తూ ఏపీ హైకోర్టు రిజిస్టర్ జనరల్ ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల కోర్టు పోలియో జర్నీ బదిలీ చేస్తూ కడప జిల్లా జడ్జిగా జస్టీస్ రామకృష్ణ ప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వులు సెప్టెంబరు 6 నుంచి అమల్లోకి రానున్నాయి.

## దరఖాస్తు చేసుకోండి

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :**



బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాల పరిధిలోని వివిధ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి యం. శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీ కార్య కర్తలు 11, సహాయకులు 59 మరియు మిని అంగన్వాడీ కార్యకర్తలు 4 పోస్టుల భర్తీ కొరకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిర్వహించుట కొరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు అట్లూరు మండలంలోని కోనరాజుపల్లె అంగన్వాడీ కార్యకర్త బీసీ–ఎ, గోపవరం మండలం రాచాయపేటకు ఈడబ్ల్యుఎస్, బద్వేలు మండలం, పుట్టాయపల్లె బీసీ కాలనీకి బీసీ–ఎకి, బాలాయపల్లె ఓసి, అట్లూరు1 అంగన్వాడీ సహాయకులు బీసీ–బి, బద్వేలు రూపరాం పేట బీసీ–ఎ, బద్వేలు మున్సిపాలిటీ దర్గా వీదిలో ఓసి, లక్ష్మిపాళెం బిసి–బిలకు పోస్టులు కేటాయించబడ్డాయని, కావున అర్హులైన దరఖాస్తు ఫారమును శిశుఅభివృద్ధి పథక కార్యాలయం నందు పొందవచ్చన్నారు. వివరాకు బద్వేలులోని ఐసీడీఎస్ కార్యాలయంలోను మరియు కడప.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించగలరన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి



**బద్వేలుఅర్బన్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :**

వాసవిక్లబ్ ఇంట ర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి వారోత్స వాలలో బాగంగా వాసవిక్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టి జ్యోతిర్మయి, సెక్రటరీ పబ్బతి శ్రీదేవిల ఆధ్వర్యంలో పట్టణంలోని జర్నలిస్ట్ వృత్తిలో పనిచేసే 10టీవీ చీదెళ్ల సుబ్బారావు, ఈనాడు విలేకరి చెవుల జయప్రసాద్, వార్త జాతీయ దినపత్రిక వల్లంకొండు వెంకటరమణ, ప్రజాశక్తి విలేకరి మెంటా వెంకట నాగేంద్రలకు అమ్మవారి సన్నిధిలో శాలువాతో సత్కరించి స్వీట్ బాక్స్ అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి హరీష్, రాజేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన వాగులపై నిగ్గు తేల్చాలి

**కాశినాయన, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :**

మండలంలోని వరికుంట్ల గ్రామ పంచాయతీలో ఆక్రమణకు గురైన వాగులు, వంకలు, కాలువలపై అధికారులు నిగ్గుతేల్చాలని పలువురు గ్రామస్థులు కోరారు. వాటిని ఆక్రమించుకుని చదువును చేయడం వలన వర్షం కురిసిన సమయంలో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. కావున రెవెన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులు మరియు గ్రామ పంచాయతీ అధికారులు దీనిపై స్పందించి చర్యలు చేపట్టాలని లేకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## శ్రీభద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**చిట్వేలి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

చిట్వేలి గ్రామం పాత చిట్వేలిలో వెలసి ఉన్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ, పంచామృతాభిషేకం, రాహుకాల పూజ, కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు అర్చకులు మృత్యుంజయ పూజ నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

















